Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 19-12-42 * No. 233

ఆరువుకవులు ఒడంబడిక : అమెరికాతో ప్రత్యక్ష సంబంధం

ఆంధ్ర రెజిమెంటు

ప్రత్యేకంగ ఏర్పరుపవలెను

ఆంధ్రమహాసభ స్థాయిసంఘం తీర్మానం

కాకినాడ, డిశంబరు 18:—

శ్రీ దిక్కడ సర్ విజయగారి అధ్యక్షతకింద జరిగిన ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశములో యీ దిగువ తీర్మానములు ఆమోదించబడెను.

ఆంధ్ర రెజిమెంటు

"ఇండియాలో సైనికాధికారులు ప్రత్యేకముగా ఆంధ్రులకొరకొక రెజిమెంటు నేర్పరచవలెను. సేనలలో చేరిన ఆంధ్రుల నందరిని ఒక ప్రత్యేకజాతిగా భావించవలెనుగాని మమ్మడిగా మదరాసీలలో చేర్చగూడదు.

సికింద్రాబాదును నైజాంకు ఇవ్వకూడదు

సికింద్రాబాదు మిలిటరీ కంటోనుమెంటును, సివిలు నగరమును ఆ నగరమునందలి ఆంధ్రులు అనుమతించినచో గాని నైజాము దొరతనమువారికి వశపరచగూడదు. ఆ నగరమునందు నివసించుచున్న ప్రజలలో 100 కి 75 మంది ఆంధ్రులున్నారు.

సాంబమూర్తిగారి నిర్ణయం

అధ్యక్షుని ప్రశంస

ఆంధ్రమహాసభాధ్యక్షులు విజయనగరం మహారాజకుమార్ సర్ విజయగారు విజయనగరమునుండి నేడు మా కిటుల తంతివార్తను పంపిరి.—

"శ్రీయుత బులుసు సాంబమూర్తిగారు నయితో మదరాసునుండి రాజమండ్రి వచ్చినందుకును, అక్కడ జరిగిన ఆంధ్ర మహాసభ స్థాయి సంఘ సమావేశములో పాల్గొన్నందుకును ఆ సభలో ఒక ప్రధానసమస్యను గురించి సంతృప్తికరముగా తీర్పు చెప్పినందుకును ఆంధ్రపత్రికాముఖముగ నేను వారికి గాఢమైన నా కృతజ్ఞతను తెలియబరచుచున్నాను. ఆ తీర్పును నే సమలులో పెట్టితిని. దాని నందరును ఆమోదించిరి.

లాక్ అవుటుకు నోటీసు

ఢిల్లీ, డిసంబరు 19:—

ఇండియా దొరతనమువారు, నేడిటుల నొక ప్రకటచేసిరి.

"ఒకమిల్లులో పనివారు సమ్మెకట్టునపుడు (స్ట్రయికు) యజమానులు ఆమిల్లును మూసివేయదలచినయెడల (లాకవుటు) వారు మూడురోజులు ముందుగా అధికారులకు గానినిహరించి తెలుపనవసరములేదు. మూసివేయదలచినపుడు వుదయమునవారు స్థానికాధికారులకు తెలియచేసిన చాలును."

డోమినియనులతో ఇండియాకు సమానప్రతిపత్తి

బ్రిటిష్ ప్రభుత్వంద్వారా రాయబారాలు జరుపు పద్ధతికి స్వస్తి

క్రొత్త ఏర్పాటులవిషయమై ఢిల్లివాసింగుటను సంప్రదింపులు

న్యూఢిల్లీ, డిశంబరు 18:—

అరువు, కవులు యేర్పాటుల ననుసరించి, పరస్పరసహాయము నపేక్షించి భారతదేశము అమెరికాతో ఒక ఒడంబడిక చేసుకొనుటకు గల అవకాశమును గూర్చి యిచ్చట చర్చింపబడుచున్నారు.

యుద్ధసమయమున అమెరికానుండి ఏదైన సామగ్రి తెప్పించుకొనవలసినను అమెరికాకు నస్తువులు పంపవలసియున్నను యిప్పుడు బ్రిటిషు ప్రభుత్వముద్వారా వ్యవహారము జరుగవలసియున్నది. ఈ ఒడంబడిక జరుగుచో భారతదేశమే సరాసరి అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వములతో రాయబారములు జరుపునవకాశము కలుగును.

భారతదేశం ప్రతిపత్తి

ఈ ఒడంబడిక జరుగుచో భారతదేశ ప్రతిపత్తి ఆస్ట్రేలియా, న్యూజిలాండుల ప్రతిపత్తికి సమముగానుండును. ఈ రెండు దేశములు యివివరకే అరువు కవులు బిల్లు క్రింద అమెరికాతో ఒడంబడికలు చేసికొనియున్నవి.

ఇట్టి ఒడంబడిక జరుగుచో భారతదేశములో లెక్కలను తనిఖీచేయుపద్ధతి సులువగుటమాత్రమేగాక, భారతదేశము సంధి సభలో అరువు, కవులుర్జయే ర్పాటులకు సంబంధించిన ఆర్థిక సమస్యలను చర్చించు నధికారముకలిగియుండును ఇంతియకాదు, అరువు-కవులు ఒడంబడిక అట్లాంటిక్ ఛార్టరులో నంతర్భాగమగుటవల్ల, భారతదేశము అట్లాంటిక్ ఛార్టరుక్రిందకి వచ్చునవకాశము కలుగును.

పరస్పర సహాయిరువురై ఇండియా-అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఒడంబడిక చేసికొను అవకాశమునుగూర్చి ఇండియా ప్రభుత్వ ఆర్థికశాఖ సభ్యులు సర్ జేమ్స్ గ్రెయిస్ మెహతాగారు గత ఎండుకాలము లండనులో చర్చించి యుండిరి.

భారతదేశమునుయొక్క ఆర్థికస్థితి చాల బాగుగా నున్నది. యుద్ధము ఖర్చులో గా భారతదేశము విదేశములకు నున్నటివిధిర్చి వేయుట మాత్రమేగాక, లండనులో విశేషముగా బంగారు నిలువలు కలియుండును.

కరెన్సీనోట్లు

రాజకీయసంబంధమైన మాట ఎన్నడు చెల్లుటలు వరకు

కలకత్తా, డిశంబరు 18:—

ఇండియా దొరతనమువారు నేడిటుల ప్రకటించిరి

"కరెన్సీనోట్లను వాడుకకు రాజకీయసంబంధమైనవి ప్రత్యక్షమైన నోట్లు యెవరి వద్ద కైనను వెలామణిలో వచ్చినయెడల వాగు వెంటనే వాటిని కరెన్సీఆఫీసుకు తీసుకొని వెళ్లవలెను. ఆ ప్రాంతములో హోంకేమియూను సంబంధము లేదనియును, యెలెంటులనో వారి వద్దకు వచ్చినవనియును కరెన్సీఆఫీసువారు నమ్మకము కలిగినయెడల తదానోట్లను తీసుకొని వారికి తాజానోట్లనిచ్చును. బాంకులు, రైల్వేలు, ఫరము మొదలైనవారి వద్ద నున్నవి మాత్రము వేరుగా తీసుకొందురు.

ట్యూనీసియాలో జర్మనులు

రెండు వైపులనుండి నొక్కుటకు గొప్ప బ్రిటిషు వ్యూహం

ట్రిపోలీబ్రిటిషు వశమైనదో జర్మను అపజయం తప్పదు

లండను, డిశంబరు 18:—

ఇప్పుడు ట్యూనీసియాలో యుద్ధం జరుగుచున్నది. లిబియా పశ్చిమభాగంలో మిసురాటా, ట్రిపోలీలు బ్రిటిషువశములుచో, ట్యూనీసియాలో ట్యూనిసు విజర్టా ప్రదేశంలో నున్న జర్మనులకు లిబియా వైపునుండికూడ గొప్ప వత్తిడికి ఏర్పడును. ఈవిధంగా రెండువైపులనుండి వత్తిడికి ఏర్పడుచో ట్యూనీసియాలో జర్మనులేవి ఎక్కువకాలమునిలువబడజాలరు. ట్రిపోలీ ఆక్రమించినచో ట్యూనీసియాకు పశ్చిమ మధ్యనున్న సుస్థిరతా సముద్రభాగమునకు బ్రిటిషువారు అధికారం ఏర్పరచుకొనుట సులభము. ట్రిపోలీకి బాలాబాపు అగుటవల్ల నిత్యము విమానదాడులు గానిచి ఆ సముద్రభాగంలో కర్రువాన ఒక్కటి యైనను లేకుండ చేయవచ్చును.

జర్మనుల భయం

లిబియాతోపాటు ట్యూనీసియాకూడ బ్రిటిషువశమై తాము ఉత్తర ఆఫ్రికాను పూర్తిగా వదలి పిసిలీకి పారిపోవు పరిస్థితి ఏర్పడవచ్చునియు, ట్యూనీసియానుండి సిసిలీపై మిత్రమండలి విమానదాడులు బలముగా నుండునని యు జర్మనులు యెరుగుదురు. ఇటలీలో విమానధ్వంసకరములను అత్యధికసంఖ్యగా చేర్చుచున్నారు.

ఇంకను పెద్దపోరాటము లేదు

ట్యూనీసియాలో ఇంకను గస్తీదళముల మధ్య పోరాటమే గాని పెద్ద యుద్ధము ప్రారంభము కాలేదు. కాని, ప్రారంభమగు సూచనలు కలవు. మాటూరాపై జర్మను బాంకుబలము మరల కనపడినది. జర్మను బాంకుదళములు బలపడుచున్నట్లున్నది.

మిత్రమండలిపారి గీత

ట్యూనీసియాలో మిత్రమండలి సేనలు స్థిరపడియున్న గీత పెజ్జెజ్ ఎల్ బాబు చోదుగా ఉత్తరమునుండి దక్షిణముగా పోవుచున్నది ఫ్రెంచిసేన ఇప్పుడు దక్షిణ ట్యూనీసియాలో పోరుచున్నది.

విమానదాడులు

ట్యూనిసు దగ్గర ఒక శత్రువావ బాంబు వెయ్యబడెను. బిజర్టా ట్యూనిసులపై మిత్రమండలి విమానదాడులు జరిగెను. రైల్వే మెడ్లు పాడయ్యెను.

8 శత్రునావల నష్టం

ఉత్తరాఫ్రికాకు వచ్చు మధ్యధరా సముద్రమార్గములో 8 శత్రు నౌకలు మునుగుటకు గురియైనట్లు బ్రిటిషు నౌకాదళమువారి ప్రకటనలో కలదు.

జపాను వ్యూహం ఏమిటి?

సంచలనం లేకపోవటం చూచి మోసపోరాదు

ఏదో పెద్ద దెబ్బదీయుటకు సిద్ధమగుచున్నది

ఈవినింగ్ స్టాండర్డు మిలిటరీవిలేఖరి హెచ్చరిక

లండన్, డిసెంబరు 18:—

"జపాను వ్యూహం ఏమిటి?" అనే శీర్షిక క్రింద లండన్ ఈవినింగ్ స్టాండర్డులో ఆ పత్రికయొక్క మిలిటరీ విలేఖరి జపాను సంగ్రామ వ్యూహమును గురించి దీర్ఘముగ చర్చించుచు జపాను ఇపుడు వ్యూహగమనాటు మణిగినట్లు కళ్ళబడుగనున్నదనియు, దానిని అసమానమతో చాల జాగ్రత్తగ మిత్రరాజ్యములు గనిపెట్టియుండవలసి యున్నదనియు హెచ్చరించెను. అతడీ పదర్భమున వ్రాసిన ఈ క్రిందివాక్యములు గమనింపవలసి యున్నది.

జపాను తన ప్లానులను సాధించుటకు కాకిగుడ్డు, తన ప్రతిపక్షులను తమ కేమీ ప్రమాదంలేదను నమ్మకంలో వుంచుచుంది. ఇట్లావుంచడం జపానుకు చాలా అవసరం. కనుక ప్రస్తుతం జపాను నిస్పందచలనంగా వుండటాన్ని చూచి మోసపోరాదు. జపాను ఇవివరకటగూడ ఇట్టి తంత్రములనే వుపయోగించినది. అపుడవి బాగానే ఫలించినాయి.

జపాను ఉద్దేశం

జర్మనీచేతిలో కీలు బొమ్మగా వ్యవహరించడం జపానువుద్దేశం గాదు. జపాను అభిశంగా ఎప్పుడూ వ్యవహరించియుండలేదు. జపాను అక్షరాజ్యాలలో గానించుకొనిన ఒడంబడికగూడ, దూరప్రాచ్యంలో జపానొక్కటే ప్రధానమగు సైనిక నౌకాబల సమన్వితమగు దేశముగ నొనర్చుకొనుటకుద్దేశింపబడెను గాని వేరుగాదు.

దక్షిణ పసిఫిక్‌లో బ్రిటిషు-అమెరికను పాలితములను దీవులను ఆక్రమించుకొనుట జపాను కార్యక్రమమునందు మొదటి అంశము. జపాను ఆరంభంలోనే ఆ కార్యమును సాధించుకొనెను.

మొదటి లక్ష్యం ఇంకనూ ముగియక పూర్వమే, జపాను తన కార్యక్రమములో రెండవ అంశాన్నిగూడా సాధించుటకుపూనుకొన్నది. జావానూ, బర్మానూ ఆక్రమించుకొన్నది. అటుతరువాత వెంటనే ఆస్ట్రేలియా చుట్టునున్నదీవులను స్వాధీనపరచుకొనుటకు ప్రారంభించినది.

జపాను పరిష్కరింపవలసిన సమస్య

గత ఏప్రెలు మాసములోనే జపానుకు ఒకపెద్ద గడ్డుసమస్య ఏర్పడినది. తాను ఆక్రమించుకొనిన దానిని భద్రపరచుకొనుటకు అనుటాలేక వ్యగ్రముగ నింకను ప్రక్కదేశముపైకి జనుటగూడనదనే ఆప్రశ్న. డంకర్కు ఘట్టాంతరం హిట్లరును గూడా ఇట్టి సమస్యయే యెదుర్కొనినది. అపుడు హిట్లరువలెనే ఇపుడు జపానుగూడ జయించినవానిని భద్రపరచుకొనుటకు నిశ్చయించుకొనినది.

మిత్రమండలి బలం

గర్తెరుగ వ్రయత్నాలు

జపాను మిత్రమండలి బలములను పట్టిచూచి, వాని శక్తిని తెలిసికొనుటకుగాను మూడుసారులు నౌకాబలమును పంపప్రయత్నించెను. అందొకటి బంగాళాఖాతములోనికి 2 కోరల్ సముద్రములో నిమిజ్వే వద్దను మిత్రబలముల దలపడ చూచెను. ఆ సంఘర్షణలలో, జపాను అపారమగు నష్టములకు గురియైనది. జపాను క్రొత్తగా నిర్మించుకొనిన ఆక్రమితదీవుల వలయ ప్రాకారం రక్షణకు ఈ నష్టముల ననుభవింపక తప్పనిదిగాదు. ఈలోగా జపాను పూర్తికొనలేదు. రాబోవు కొత్తయుద్ధములకుగాను, జపాను సైనిక నాయకులు తమ సేనలకు నిశితమగు శిక్షనొసగి సిద్ధమొనర్చుచున్నారు. వైనానుండిగాని ఇండియానుండిగాని తమపైకి దాడులుసాగించుట కవకాశమున్నంతవరకు జపానుకు రక్షణలుండవు. అంతవరకు-దూరప్రాచ్యమున జపానుకు రక్షణయుండదు.

పెద్దపులి, తానుకరింపబోవు జంతువుపైకి దుముకుటకు పూర్వము నిశ్శబ్దముగా చాల ఒదిగియుండును. దానున్నది జపాను కార్యక్రమంలో నాల్గవఘట్టం."

చీనాసేనల విజయము

జపానువారిని వెన్నాడుచున్నారు

చుంకింగు, డిసెంబరు 18:—

పశ్చిమ హూనాయందలి చీనాసేనలు యాంట్సీనది ఉత్తరతీరమున చాల ముఖ్యపట్టణమగు హూపాను తిరిగి ఆక్రమించుకొని జపానుసేనలను ఉత్తరముగా సూసీ వైపు తరిమివేయుచున్నారని యుద్ధభూమినుండి నేటిరాత్రి ప్రొద్దుపోయి చుంకింగు వార్త వచ్చినది. బర్మా సరిహద్దుకు దగ్గరగా పశ్చిమయూనానులో ఉత్తరముగా కుందుకు నడుచుటకు జపానువారు మరల ప్రయత్నములు ప్రారంభించిరి. కాని మరల వారు వెనుకకు తరిమివేయబడిరి.

వ్రాన్సు నౌకాదళం

లండన్, డిశంబరు 18:—

ఈజిప్టులో అల్జీరియాలోని ఫ్రెంచి నౌకాదళము మిత్రమండలిపక్షమున చేరుటకు సిద్ధముగానున్నట్లేకను యాత్రి వార్తరాలేదు.

బర్మాపై విమానదాడులు

శత్రువైనిక సమీకరణ వాతలు లేవు

న్యూఢిల్లీ, డిసెంబరు 18:—

పదియవ అమెరికను విమానదళము ఇండియానుండి ప్రతిదినమును అనేకసార్లు బర్మా యందలిపోర్టుప్రదేశములపైకెగిరి దాడిచేసుచూచి వచ్చుచున్నది.

కెనరలు స్టిల్‌వెల్ గారు పైవిమానములను నేడు పత్రికాలేఖరులయెదుట వెలిబుచ్చుచు బర్మాలో జపానువారి సైనికసంచలన మేమాత్రముగాని పొంచిన చిహ్నాలెవ్వియు మనవేగువిమానములకు కనుపించలేదని తెలిపిరి.

అమెరికనుల విమానములు కొక్కడనుగూడ చెప్పదగిన శత్రు ప్రతిఘటన కనుపింపనేలేదు. ఈ నైమానికులు రమకు గావలసిన వివరములన్నిటిని తీసుకొనియేవచ్చిరి. చిన్న చిన్న జపానుసేనల కదలికలు మాత్రమున్నటటుట గనుపించెను. వానిని అమెరికను విమానము లెదిర్చెను." అని టిస్సెల్ గారు పలికిరి.

లిబియా యుద్ధము

మాట్రిటన్‌వద్ద కొంత జర్మను సేన తప్పించుకొనెను

రోమెలు ఎక్కడనున్నాడు?

లండను, డిసెంబరు 18:—

మాట్రిటన్ వద్ద బ్రిటిషు బంధమును తప్పించుకొని కొంత జర్మనుసేన పారిపోయెను. కాని బ్రిటిషువారు కూడాపోయి నోఫీలియాకు వైరృతిగా మరల ఆ జర్మను సేనతో పోరుచున్నారని రాయిటరు ప్రత్యేకలేఖరి చెల్లించెను.

నోఫీలియాఎల్ ఎఘెయిలాకు వంద మైళ్ల దూరము. మాట్రిటనకు 40 మైళ్ళ పడమరగానున్నది. నోఫీలియా, గాలు గుత్రోవలు కలియుచోటు. ఇంకను ఎల్ ఎఘెయిలాలో బ్రిటిషువారి సరిగా స్థిరపడకముందే, మాట్రిటనకు వారు కొంతసేనను పంపిరి. బ్రిటిషుసేన పెద్దది కాకపోవుటవల్ల అచ్చట కొంతజర్మనుసేన తప్పించుకొనియుటపడుటలో ఆశ్చర్యములేదు. కాని మాట్రిటన్‌వద్ద చాలాకుంది జర్మను సైనికులు మరణించిరి. పారిపోగలిగినవారు కొంతమంది మాత్రమే. జర్మను టాంకులనేకము నాశనమయ్యెను.

మిత్రమండలి ప్రకటన

నోఫీలియాకు వైరృతిగా యుద్ధము జరిగినట్లు మిత్రమండలిప్రకటన తెలుపుచున్నది. బ్రిటిషు సైనికపురోగమనమునకడ్డువచ్చిన శత్రు విమానములు శిథిలమైనవి.

రోమెలు ఎక్కడనున్నాడు?

రోమెలు ట్యూనీసియాలో నున్నాడని కొన్నివార్తలు పుట్టినవి. కాని ఈ వార్తలు నిజముకావని లండనులో సమాచారము తెలిసినది.

మార్షల్స్

హ్యాండ్ పవర్ పిండిమర

అన్నిరకాల ధాన్యము, గోధుమలు, జొన్నలు, బార్లే, ఉలవలు, కాఫీ, మొదలయినవి పప్పుగానున్ను, పిండిగానున్ను విసరుటకు పనికివచ్చును.



కెపాసిటీ దాదాపు గంటకు 12 పౌనులు.

ఖరీదు రు. 75/- నికరము.

హ్యాండుపవరుతో పనిచేయు యీ చిన్న పిండిమర యిటీఅక్కర కుపయోగపడునట్లున్న లేక చిన్నధాన్యముల పాపుకు ఉపయోగించునట్లున్న తయారుచేయబడినది. ఆహారపదార్థముల కన్నిటికిని లేక యితరత్రా పనులకును వాడుకొనవచ్చును. వైండింగుస్లేట్లపు మరలు అనుపబడియున్నవి. చాల మెత్తగాను, గరుకుగాను విసరుటకుగాని పప్పును చితకగొట్టుటకుగాని మన వీలు నడుచునటి అమర్చుకొనవచ్చును.

అని కత్తిపనులకు తగినట్లు శ్రద్ధగా నిర్మింపబడినది. బరువుగల ఫ్లయిపీటుతో అమర్చబడియుండుటచే పిండి చాల మెత్తగా విసరుకొనవచ్చును.

మార్షల్ సన్సు అండ్ కంపెనీ (ఇండియా), లిమిటెడ్.,

మార్షల్స్ బిల్డింగ్, మద్రాసు.

భారతస్వాతంత్ర్య పరిణామము

యుద్ధానంతరందాకా ఊరకుండరాదు

సర్ మహమ్మదు జఫరుల్లాఖాను అభిప్రాయము

అటవా, డిసెంబరు 18:—

సర్ మహమ్మదు జఫరుల్లాఖాను యిక్కడ పత్రికాప్రతినిధులతో మాట్లాడుచు భారత స్వాతంత్ర్యమును గురించి తమ అభిప్రాయము నీ క్రిందివిధముగా దెల్పిరి:—

భారతరాజ్యాంగ సమస్య యుద్ధానంతరము పరిష్కారం అయినా అప్పుడైనను భారతదేశమును స్వాతంత్ర్యమునకై సిద్ధము జేయుటకు బ్రిటను యిప్పటివరకు తీసికొన్న పనులేనని మితవాదులు తలంచుచున్నారు. ముఖ్యంగా యీ మధ్యకాలంలో క్షుభ్ధులతో నుండుటం కూడదని వారు ముఖ్యంగా కోరుచున్నారు. వారు చెప్పిన ప్రకారం చేసినట్లయితే మితవాదిభావములను బలపరచి భారతస్వాతంత్ర్య పరిణామాభివృద్ధి కలుగుచున్నదని వారికి విశ్వాస మేర్పడగలదు.

యుద్ధసహాయం

రాజకీయంగా దేశంలో అశాంతి ఉన్నా యుద్ధసహాయప్రయత్నముల కెట్టి ఆటంకమును గలుగలేదు. భారతదేశస్వచ్ఛంద 16 వేలనుండి 15 లక్షలకు పెరుగుటే యుందుకు సాక్షి. ఇందుకు నిర్బంధమేమీన్నీ చేయలేదు. బ్రిటిషువారి రిండియానుండి పొమ్మనగానే పోయినట్లయితే దేశమంతా అల్లరిపాలై పోయి జపానువారిని చక్కగా దయచేయుమని ఆహ్వానించినట్లయ్యెను అని చెప్పిరి.

మలబద్ధమున కేమి చేతును?



ఆరోగ్యమునకు అంతశ్శుచియే ప్రకృతియొక్క ప్రథమ సూత్రము. మలబద్ధమును పోగొట్టుకొనుటకు మీ శరీరములోపల శుభ్రముగా నుంచుకొనుటయే ఉత్తమసాధనము. మంచి రుచిగల ఆండ్రూస్ లివర్ సాల్టు నసుదినము ఒక్కగ్లాసు సేవించిన మలబద్ధము, తదితర అనుదిన పంకటములకు కారణమైన కల్మషములను పోగొట్టును. రక్తమును శుభ్రపర్చును. శరీరమునందును పరిశుభ్రముగను, శక్తివంతముగను జేయును. అనుదినము ఆండ్రూస్ నొక్కగ్లాసు సేవించి ఆనందింపుడు. ఆ పాటు కాదుం అంతశ్శుచికై ప్రతిదినము వాడుడు

ఆండ్రూస్ లివర్ సాల్టు

ANDREWS LIVER SALT

ఆరోగ్యపానీయము, విరేచనకారియైన టానిక్.

శుభ్రపర్చును - చలువచేయును - హాయిగొల్పును - శక్తినిచ్చును.

No. 100

ఉచితము

...లకు రు 775 లు సంపాదించుకోండి

నెలకు మీరు రు 775/-లు సంపాదించుకో...లని వుంటే మా ఫ్రెంచి గోల్డు డేజన్సీ...కోండి. 6 తులాలు ఫ్రెంచి గోల్డు, ఒక జత ఫ్యాన్సీ గాజులు, ఒక జత చెవిపోగులు ...డు వుంగరాలు శాంపిళ్లుగా పంపుతాము. ...భరణాల పూర్తి శ్యాంపిళ్లుగాను, యేజన్సీ మర...లు ఉచితము నేడే వ్రాయండి. 1(2-118)

THE ALLIED TRADERS
(A. Pt.) P. B. 261, LAHORE.

WANTED

TWO QUALIFIED PHYSICAL Instructors for two Municipal Middle Schools. Combined drill and drawing teachers will be preferred. Pay will be according to the qualifications prescribed in G. O. No. 3639, L. & M., dated 7-9-35. Applications should reach the Commissioner on or before 31-12-1942 accompanied with a fee of Re. 1/- which should be sent by money order.

Nellore Municipal Office, Dated 11-12-1942. | SANJIVA TALAVAR, Commissioner.

మీటింగు నోటీసు

ఆంధ్ర పేపరు మిల్సు కంపెనీ, లిమిటెడ్, బొంబాయి.

...ద్రాసు రాజధాని, తూర్పు గోదావరి ...ల్లా రాజమండ్రిలో యున్న ఆంధ్రపేపరు ...ల్సు కంపెనీ లిమిటెడ్, వారియొక్క ప్రథమ డిబెంచరు హోల్డరులకు నోటీసు ...ద్వారా తెలియజేయునది ఏమనగా, 1935 సం॥ సెప్టెంబరు 20 వ తేదీనాటి డిబెంచరు ట్రస్టుడీడులోని పరతు ...కారము, 1942 వ సంవత్సరము డిశంబరు 18 వ తేదీ సోమవారం మధ్యాహ్నము, ...ండన్లైమైను 8 గంటలకు బొంబాయిలో ...డ్డరోడ్డున ఉన్న ఉడ్‌లాండ్స్‌నందు, ...పరు కంపెనీ ప్రథమ డిబెంచరుహోల్డ...ల సమావేశము జరుగును. అందు యిది...లలో రాజీనామా నిచ్చిన ట్రస్టీలు, వయా...ం పొద్దారు మరియు ప్రభుదయాల్ ...మత్‌సింగ్ దాకాగార్ల స్థానములో, ...ద్దరు ట్రస్టీలు యీ సమావేశములో ఎన్న...బడుదురు.

బొంబాయి 12-12-42 | ఆంధ్ర పేపరు మిల్సు కంపెనీ లిమిటెడ్‌యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల అనుమతిపైని (సం) వి. యస్. ఆప్టే, సెక్రెటరీ.

ప్రకటన

...వరణ కాబడిన 1920 సంవత్సరపు ...స్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టుయొక్క ...క్షన్ 78 యొక్క సబ్ సెక్షన్ (3) క్రింద యివ్వబడిన ప్రకటన

...మద్రాసు డిస్ట్రిక్టు మునిసిపాలిటీల ఆక్టుక్రిందగాని లేక యితర చట్టముల ...ందగాని మినహాయింపు కాబడిన ధూమాల ...ప్ప యితర యావత్తు అనగా వ్యవసాయ ...కార్యము నిమిత్తము ప్రత్యేకముగా ఉప...యోగింపబడ నట్టియూ, కట్టడములను అక్ర...మింపబడ నట్టియూ, లేదా వాటి పరిపాలనను ...పడనట్టియూ, వాటిలో చేరయుండనట్టియూ ...అంతపురం మునిసిపాలిటీ పరిహద్దులలోయుం...డు ధూమాలపై హాలీ విస్తీర్ణమును బట్టి వేయు...డు జాకీలీ ఉండువద్దతికి బదులు వాటి...ల నిలువను బట్టి ఈక్రింద కనబరచిన ...ప్రకారం ఆస్తిపన్ను జనవరి 1-4-1943 తేదీ...నుండి విధించవలెనని అనంతపురం మునిసి...పల్ కౌన్సిలువారు తి 15-12-42 తేదీ...నాడు నెం. 340 రు తీర్మానము ద్వారా ...నిశ్చయించి యున్నారు. సదరు ఉద్దేశమునకు ...సంబంధించి అభ్యంతరములు, సలహాలుగాని వున్నయెడల 31-1-1943 తేదీలోగా మునిసిపల్ ఆఫీసు అందజేయవలెను, అని కౌన్సిలువారిచే ...నిశ్చయింపబడును.

...రణ కార్య...ల్ వేయ...ఆస్తిపన్ను	కిమ్మగుమ్మట మాటికి	0-6-0	అర్ధ సంవత్సరము
...రియు ము...లువ పన్ను	డిటో	0-2-0	డిటో
...ఖానా పన్ను	డిటో	0-1-0	డిటో
...పన్ను	డిటో	0-1-0	డిటో

మునిసిపల్ ఆఫీసు, అనంతపురం 16-12-42 | S SITARAMAIAH Commissioner.

...రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

...పుట్ - సువాసి - చుర్ణ - బొట్టు

...పదార్థములు ఏల ప్రశస్తమైనవో 32 సంవత్స...రముల అనుభవముండుటచే, ఇట్టి విస్తృతవ్యాప్తి ...పొందుటకు చిత్తశుద్ధిగా చెట్టి కృషిచేయుటచే, ...వీరి ఆరోగ్యవంతులు గా చేయుటచే.

...లు:— (4-65)

...అండ్ కో, (రిజిష్టర్డ్) గోపాలపురము, ...యూ) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

గంటబంచాంగం

దిత్రభానువాసరము మార్గశిరము త్రయో...
1942 సం॥ డిసంబరు 20 ఆదివారం
ఆ॥ త్ర ప3-53 కృ ప 2-23 వర్జ్యంలేదు
సు॥ చతుర్దశిడిసంబరు 21 సోమవారం
సో॥ చతు సా 5-23రో సా 4-30వర్జ్యం
ఉ 7-58 మొ 9-37 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ డిసంబరు 19 తేది శనివారము

శుభాంతం

'శుభంగా పర్యవసించేది యావత్తూ శుభమే' (all is well that ends well) అని షేక్స్‌పియర్ మహాకవి అన్నాడు. రాజమహేంద్రవరపట్టణంలో సమావేశమైన ఆంధ్రమహాసభ స్థాయిసంఘం శుభాంతంగా జరిగినందుకు స్థాయిసంఘం వారిని, అధ్యక్షులు సర్ విజయాగారిని, ఈ సమాధానానికి తోడ్పడిన శ్రీ బులుసు సాంబమూర్తిగారిని అభినందిస్తున్నాము. ఆంధ్రరాష్ట్రనిర్మాణము, అఖిలాంధ్ర సమ్మేళనము, ఆంధ్రజాతియొక్క సర్వతోముఖాభ్యుదయము అను ఈ లక్ష్యత్రయాన్ని సాధించటమే ఆంధ్రమహాసభ తన పరమావధిగా పెట్టుకొని, అకుంఠితమైన దీక్షతో ఏతత్కార్యసిద్ధికై కృషి సలుపవలసిందని మొదటినుంచీ మేము అశిస్తూనచ్చాము. ఈ లక్ష్యం మరుగుపడకుండా, కర్తవ్యపరాయణత్వం సడలకుండా పాటుపడినంత వరకూ ఆంధ్రమహాసభ యావదాంధ్రజాతియొక్క ఆదరాభిమానాలను కొల్లలుగా చూరగొంటుందనటానికి ఏవిధమైన సందేహమూ లేదు.

ఈ మధ్యను ఆంధ్రమహాసభా వ్యవహారాల్లో చిన్నకల్లోలం పుదయించింది. ఏ మహాసంస్థలో నైనా అభిప్రాయభేదాలకూ, వాదప్రతివాదాలకూ కొంత అవకాశం లేకపోలేదు. నిజంగా చూస్తే, ఈ మతభేదం సంస్థయొక్క సజీవత్వానికీ, నిర్వాహకుల చైతన్యతకూ నిదర్శనమనే చెప్పవచ్చు. ఐతే, ఈ భిన్నాభిప్రాయాలు వ్యక్తిపరమైన కలహాలకిందికి మారి, మూలసంస్థకే ముప్పు వాటిల్లకుండా చూచే బాధ్యత ఆంధ్రోద్యమాభిమాను లందరిమీదా వుంది. ఐకమత్యం లేకపోవటం చాతనే ఆంధ్రు లేశాఖలో నైనా తాము పొందదగినంత ఔన్నత్యాన్ని పొందటంలేదేమో నని అనుమానించటానికి ఆధారం లేకపోలేదు. ఈ అపయశస్సును ఆంధ్రమహాసభ అంటగట్టుకోరాదని మేము కోరేది.

బందరు, గుంటూరు సంఘాలు రెండూ అశ్రీయాలనీ, అవి రద్దు కావలెననీ, శ్రీ సాంబమూర్తిగారు లేవ్పిన సర్దుబాటు స్థాయి సంఘంవారు ఏకగ్రీవంగా అంగీకరించారు. కొత్తకార్యనిర్వాహకులతో నూతన కార్యవర్గం ఎన్నుకొనబడింది. బందరు, గుంటూరు సంఘాలలోని ప్రధానవ్యక్తులకు ఈనూతన సంఘంలో తగు ప్రాధాన్యత కలదు. గతాన్ని విస్మరించి, తాము వహించవలసియున్న మహాబాధ్యతలను మళ్లీ ఒకమాటు స్మరించి, సమరసభావంతో వీరందరికీ మీదట కర్తవ్యపరాయణులు కాగోరుతున్నాం.

నూతన కార్యనిర్వాహకవర్గంవారి కార్యక్రమ మేమో ప్రచురించబడలేదు. భవిష్యత్కార్యక్రమాన్ని గురించి అసలీ సమావేశంలో చర్చించబడిందో లేదో తెలియటం లేదు. యుద్ధవల్లనూ, రాజ్యాంగ ప్రతిష్టంభనవల్లనూ, ధరల పెరుగుదలవల్లనూ, కరవుకాటకాల వల్లనూ యావద్భారతజాతితోబాటు ఆంధ్రులు కూడా అనేకకష్టాల పాలౌతూవున్నారు. ప్రజాప్రతినిధులు కారాగారబద్ధులవటంచేత ప్రజలు మొరలనాలించే నాథులు లేకున్నారు. ఈ తరుణంలో, రాజకీయాల్లో కలగజేసుకోకుండానే, ముఖ్యంగా జనసామాన్యంయొక్క కష్టనిష్ఠూరాలను తొలగించేటందుకు ఆంధ్రమహాసభవారు మార్గాన్వేషణం చేసి ప్రజలకృతజ్ఞతను బడయవచ్చు. ఫిబ్రవరి నెలలో జరుగగల మహాసభ కాన్పరెన్సువారైనా ఇందుకు పూనుకుంటారని విశ్వసిస్తున్నాం.

బొంబాయిలో అల్లరులు

స్త్రీల డూరేగింపు చెదరగొట్టబడినది

అహమదాబాదులో పోలీసువారిపై ద్రావకం చల్లబడెను

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసంబరు 18:— నేడు కొందరు స్త్రీలు బొంబాయిలో వూరేగింపుతో బయలుదేరిరి. బులియను ఎక్స్‌ఛేంజివద్ద పోలీసువారు వూరేగింపును చెదరగొట్టిరి. పోలీసువారు ఆరుగురు స్త్రీలను అరెస్టుచేసిరి.

ట్రాములమీద రాళ్లు విసరుట

నేడుసాయంకాలము గిర్గాములోను మరి చాలవీధులలోను ప్రజలు ట్రాముకారుల మీదను బస్సులమీదను రాళ్లను విసరిరి. గిర్గాంవీధిలో రాళ్లవల్ల రెండు బస్సులకు నష్టముకలిగినది. పోలీసువారు రక్షకుడ 10 మందిని అరెస్టుచేసిరి.

నగలదుకాణముమీద రాళ్లు

మరివకవీధిలో వక నగలదుకాణముమీద కొందరు రాళ్లను విసరిరి. కిటికీలఅద్దములను నగల అలమారుల అద్దములను పగిలినవి. అక్కడ పోలీసువారు ముగ్గురిని అరెస్టుచేసిరి.

బాంబులను విసరుట

నేడు సాయంకాలము ఇవాన్స్ ఫ్రేజరు కంపెనీ కట్టడముమీద రెండు బాంబులు విసరబడెను. అవి పేలలేదు. పోలీసువారు వాటిని తీసుకొనిపోయిరి.

పోలీసు కానిస్టేబుల్‌కు శిక్షలు

ఢిల్లీ, డిశంబరు 18:— ఢిల్లీలో 18 మంది పోలీసు కనిస్టేబులు సెలవు పుచ్చుకొనకుండ పనిలోకి రాకుండ నిలచిపోయినందున వారిమీద ఎస్మెన్సీయల్ సర్వీసెసు ఆర్డరుక్రింద కేసుచేయబడెను. మేజస్ట్రేటు వారిలో వకనికి 6 నెలల కఠిన శిక్ష వేసెను. తక్కిన 17 మందికిని చెరి 40 రూపాయల జుర్మానా వేసెను.

పోలీసువారిమీద ద్రావకమును చల్లుట

అహమదాబాదు, డిశంబరు 18:— అహమదాబాదులో మూడు వీధులలో కొందరుప్రజలు పోలీసువారిమీద ద్రావకమును చల్లిరి. ముగ్గురు కనిస్టేబులకు ఒళ్లు కాలినది.

బాలటు పెట్టెలను తగులబెట్టిరి

నాగపూరు, డిశంబరు 18:— నాగపూరు మునిసిపాలిటీ ఎన్నికలు చాలవరకు శాంతముగానే జరిగిపోయెను. కాని కొన్ని వార్డులలో మాత్రము వోట్లు వేయు పెట్టెలను, వోటింగు కాగితములను తగులబెట్టిరి. యుద్ధము ప్రారంభమైన తరువాత ఈ నగరమున ఎన్నికలు జరుగుట కిదియే మొదటిసారి.

నాగపూరు టైమ్సు వెలువడకుండుట

నాగపూరు, డిసంబరు 18:— నేడు నాగపూరులో నాగపూరు టైమ్సు పత్రిక వెలువడలేదు. మరివకకారణమువల్ల యిటుపైని యీ పత్రికలో ప్రధాన సంపాదకీయ వ్యాసమును ప్రకటించరు. ఆ స్థలము ఖాళీగా వుంచబడునని తెలిసినది.



జనరలు వావెలుగారు 'యుద్ధం' గమనించుట

దక్షిణసైన్యం విన్యాసాలు

వాస్తవికపరిస్థితులలో "యుద్ధం"

(ప్రత్యేక ప్రతినిధి)

మదరాసు, డిశంబరు 19:— దక్షిణ ఇండియాలో నున్న సైన్యమునకు గత వారంలో కేవలం యుద్ధరంగంలో నున్న పరిస్థితుల నమర్చి శిక్షణ ముసంగేటటువంటి సైనికవిన్యాసములు జరుపబడెను. అనేక వేల సైన్యము యిందు పాల్గొనెను. భారత సర్వసేనాధికారి యగు జనరల్ వావెలుగారే యీ సైనిక విన్యాసములను స్వయంగా నేర్పాటు చేసిరి. విమానసేనాని యగు సర్ రిచర్డు పియర్సి, లెఫ్ జనరలు సర్ నియోలు చేర్సఫర్డు పియర్సి దక్షిణ సైన్యం జనరలు ఆఫీసరు కమాండరు, మేజరు జనరలు ఓసుబర్న్, మేజరు మున్నగు సైనిక ప్రధానోద్యోగులు ఈ విన్యాసాలలో ప్రధాన సేవానికి తోడ్పడిరి.

పత్రికా ప్రతినిధులు, సివిలు ఉద్యోగులలో పెద్దలు పలువురు గూడ ఆహ్వానించబడిరి. లెఫ్టిటెనెంటుకర్నలు బి. ఎం. కౌలుగారు, పబ్లికు రిలేషన్సు అసిస్టెంటు డైరెక్టరుగారు ప్రేక్షకులకు స్వాగతమొసంగి, వెంటనండి అన్నిచోట్లకు తీసుకపోయి అన్నియు బోధపరచి చెప్పిరి. ప్రేక్షకులలో ప్రధానులు మేజరు ఎల్ ఆర్మ్రూనుగారు, హైదరాబాదు కమాండరు, కెప్టను పి. ఎస్. భగతు బి. సి. (ఆఫ్రికాయుద్ధంలో ఘనతవహించినవారు) మదరాసు గవర్నరు సర్ ఆర్థరు హోపు, అడ్వైజరులు బోసు, ఆట్టినుగార్లు గలరు.

పొరబాటులు చేసిన దిద్దుచుందురు. ఒక చోటశత్రు సంఖ్యగాని, వారి ఆయుధ బలంకాని, మిత్రసేనల బలం కన్న యెక్కువగ నున్నదని అంపైర్లు చూచినచో ఆ విషయం దేశాన్ని రక్షించుచున్న సేనానికి తెలిపి, తరువాత చర్య ఆతడే నిర్ణయించుకొనుటకు విడచిపెట్టుదురు. ఈ విన్యాసములందు పాల్గొన్న సేనలన్నీ సకవచ మోటారుదళములే. ఒక ప్రాంతాన్ని ఒక బ్రిగేడు, యింకొకభాగాన్ని యింకో బ్రిగేడు సైన్యం రక్షించుచు వెనుక రిజర్వులో ఒక బ్రిగేడు (సుమారు 700) సైన్యం ఉంచబడెను.

పత్రికాప్రతినిధులు - సైనికోద్యోగి లెఫ్. కర్నలు బ్రిజ్ మోహన లాలుగారు

విన్యాస వివరాలు

ఈ సైనికవిన్యాసముల ముఖ్యప్రయోజనము శత్రువు ఒకచోట దక్షిణఇండియాలో దిగినచో వారిని నిరోధించి ఓడించుటకు సైన్యానికి తగినశిక్షణ యొసంగుటయే. అందుకొరకు ఒక సైనికదళమును శత్రుదళముగ నెంచి వారిని సముద్రం ఒడ్డునదింపి వారులోనికి ప్రోసికొనివచ్చుచుండగ వారిని తమకళము యుక్తినుపరించి నిరోధించుకార్యము రక్షించుచున్న సైన్యానికి విడచిపెట్టబడెను. ఇరుపక్షముల సైన్యాలకు యిద్దరు కమాండరులు నియమింపబడిరి. వారికి తగు సైనికదళము లివ్వబడెను. తరువాత యీ బూటకపు యుద్ధం ఎంత మేర జరుగవలెనో ఆ ప్రాంతము నిర్ణయించబడెను. తరువాత సరిగా శత్రువు వచ్చి యుద్ధంచేస్తే ఎటువంటి పరిస్థితులేర్పడునో, ఎచటెచటకు ముందునుండి వెనకనుండి రాగలడో ఊహించి దానిప్రకారం స్కీము తయారుచేసి నడిపించబడెను. డైరెక్టింగు స్టాఫ్ అని కొందరు అనుభవజ్ఞులగు సైనికోద్యోగులు నియమింపబడిరి. వారు అన్ని సైనిక స్వీకులు ప్రతినిధులైయుండి వారే యీ 'యుద్ధం' నడిపించిరి.

అంపైరులు

రెండుపక్షాలందు "అంపైరులు" నియమింపబడిరి. వారు వివిధ సైనికదళముల కమాండరులు చేయుచున్న పనులు జాగ్రత్తగ గమనించి రికార్డు వ్రాసిరి. యుద్ధరంగంలో అనుకోనిచోట వెనుకనుండి శత్రువు వచ్చి పడినచో యీ సైన్యం యొక్క సేనాని ఎట్లు తప్పించుకొనునో, లేక ఎదిరించునో, ఎంత పడిగ చర్య నిర్ణయించునో అంపైర్లు గమనించుచుండుటవారికార్యము. సేనానులు దక్షిణసైన్యంలో పబ్లికు రిలేషన్సు అసిస్టెంటు డైరెక్టరు వీరు సైన్యానికి సివిలు ప్రజలకు సామరస్యం కుదుర్చుటకు ప్రత్యేకంగా నియమింపబడిరి. భారతీయ సైనికోద్యోగులలో 30 ఏట లెఫ్టిటెనెంటు కర్నలు హోదా బడయుటకు వీరే ప్రథములు.

ప్రేక్షకులకు ప్రత్యేకగుర్తులు

అంపైరులు, డైరెక్టింగుస్టాఫ్ ఉద్యోగులు రెండుపక్షాలమధ్య తిరుగుచుండాలి. కనుక, వారు బాగుగ గుర్తింపబడుటకై వారి చేతులకు తెల్లగుడ్డలు నీలంగుడ్డలు కట్టబడెను. ప్రేక్షకులకు ఎర్రగుడ్డలు కట్టిరి. ఈ గుర్తులు లేకున్నచో, సైన్యంయుద్ధ తిరుగుచున్నపుడు ఆ సైనికులు వీరిని పంచమదళం గూఢచారులుగ నెంచి ఖైదుచేయగలరు. మిత్రసేనలకో గుర్తు, 'శత్రు' సేనలకు వేరేగుర్తు తలలకోపీలపై గలవు.

ప్రేక్షకులు మోటారులు ఒక గ్రామం చేరువ పోవుచుండగ, ఒక రైలు గేటు కాపాడుచుండిన సైన్యం వారిని నిలిపివేసి, ఎంతో నేర్పు పరిశోధించిన పిదప గాని విడువలేదు. దక్షిణమున వేరొకవంతెన కాపాడుచుండిన సైనికులు, ఆ వంతెన 'శత్రువులు' రాకుండ పడగొట్టబడినది కాపున దానిపై పోరాదని వారించిరి.

నాన తీవ్రముగ కురియుచుండెను. విలేఖరులు అరతల నున్న 'శత్రు'పక్షం చూచబోవుచుండిరి. వంతెనవద్ద నున్న సామాన్య సైనికునకు వీరి ఆర్డరు తెలియక తన ఉత్తరువుల ప్రకారం తాను కారులను పోనీయ జాలనెను. వంటనున్న సైనికోద్యోగి వాని కెంతో నచ్చజెప్పి నాకు విడిచెను.

(4-వ పేజీ చూడుడు)

బలహీనమైన ఫ్రాన్సు

ఐరోపాలో ఉండతగదు

మాంచెస్టర్ గార్డియన్ వ్యాఖ్య

పత్రికల వ్యాఖ్య: మాంచెస్టర్ గార్డియన్ పత్రిక ఇవాళ్టి వ్రాస్తూ బలహీనమైన ఫ్రాన్సు ఐరోపాలో ఉండతగదు అని జనరల్ డి గాల్ గావించిన ప్రకటనతో ఆమోదిస్తోంది మిత్రదేశాలు జర్మనీ దురాక్రమణ శక్తిని చితకగొట్టవానికి ఎంత కృషి చేసినా ఐరోపా రక్షణలో ఫ్రాన్సు స్థితి అతి ముఖ్యమైనది పశ్చిమ ఐరోపాలో బ్రిటనుకు ఫ్రాన్సుకు ప్రత్యేక బాంధవ్యత ఉండవలెను. ప్రాచ్యంలో రష్యా పోలండు జెకోస్లోవేకియా ఫ్రాన్సుతో ఉండవలెను అవి ఒకరికొకరు పుష్టిని, పరస్పర విశ్వాసాన్ని ప్రత్యుత్పన్నం చెయ్యాలి.

"యూరప్ వైర్‌పోస్టు"

ఉత్తరాఫ్రికా యుద్ధం ఫలితం తేలటానికి వ్యవధి అవసరం వసంతకాలం వచ్చేప్పటికి రష్యాను మనం చేతుకొని జర్మనుల చేతులలోనుండి ఐరోపా ఆధిపత్యాన్ని తొలగగొట్టాలి. తరువాత అనుకున్న ప్రకారం హిట్లరు సేనలలోనూ, వసంతంలోనూ కార్యక్రమాన్ని నిర్వహించటానికి అతనికి ఎప్పుడూ స్వతంత్రత ఉంది. ఈ దఫా ఇది సాగనియ్యరాదు జర్మను ముంచరక్షణ కోసమే పూచీరోజులు రాకతప్పదు. ప్రవర్ధమానమవుతూన్న మిత్రబలాలు జర్మనీ పీచమడంచేలోపున హిట్లరేదైన ఒక సాహసానికి ఒడిగట్టవచ్చు రష్యాపై మళ్లీ ఒక బ్రహ్మాండమైనపోటు పొవచ్చు లేకపోతే బ్రిటనును కొట్టడంలో తన సర్వస్వాన్ని పణ్ణవచ్చు.

జాతీయ పుస్తకాలు

భారతీయనాగరికత, అహింసాతత్వము: వేదకాలంనుండి మనదేశపు యావత్తు సంస్కృతిచరిత్ర, అందలి పరిణామములు వివరింపబడినవి.

1-వ భాగం (చరిత్రభాగం)	రు 1-0-0
2-వ ,, (ఇప్పటిస్థితి, సమస్యలు)	0-12-0
రెండుభాగాలు కలిపి బాగ్‌బైండు	2-0-0
జగత్కథ (సృష్టి మొదటినుండి నేటివరకు ప్రపంచమంతటి పూర్ణచరిత్ర క్లాత్‌లో బైండు)	2-8-0
నెహ్రూ చరిత్ర (240 పుటలు) మోతీలాలు, జవహర్‌లాలుల జీవిత.	0-8-0
మౌలానా అజాదు చరిత్ర (పై అన్నియు సచిత్రములు)	0-4-0
నిర్మాణ కార్యక్రమం (డా॥ రాజేంద్రప్రసాదుగారి రచనకు తెలుగు)	0-[illegible]
జమీందారీ కమిటీ రిపోర్టు	0-4-0

కొ. శతకోపం, వకీలు, కాకినాడ

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసారంలు చేర్చక కస్తూరి, బంగారు, పగడాలు వర్ణించనమూలికలతో ముదలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపుటుత్పత్తి కలవారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము నెల్లడిచేయుట కనుకాను కలిగించితిమి.

గుణము లేనిచో డబ్బు వాపసుచేయుదుము. గంటలో నిర్మాణము కట్టివరకు ఉల్లాసము 10 నిముషము. 60 మాత్రలు రు. 5.

Dr. A. S. Murthy, Chicacole.



బక్కచిక్కి అలసి, నీరసమై కృశించినవారికి

త్వరలో గుణమిచ్చు బలవర్ధక ఆహారము

ఇది ఒక ఆశ్చర్యకరమైన ఆహారము కలిసిన బలవర్ధకము—బక్కచిక్కి, నీరసమై, అలసి, కృశించినవారికి వరప్రసాదము. ఇది మీకు అనుదినము ముఖ్యమైన ఖనిజలవణములనూ, విటమిన్లను సరియైనపాళ్లలో చేకూర్చును—ఆ అమూల్యపదార్థములు ఆరోగ్యమునకు, బలమునకు ముఖ్యమైనవి—జీవితమునకే ముఖ్యావశ్యకమైనవి.

ఉదాహరణమునకు ఒక్కవారమున అవి మీకు చేకూర్చునవి.

... 7 పౌనల గోధుమాంసము చేకూర్చునంత లోహము.
... 73½ పౌనల యాపిల్సు చేకూర్చునంత భాస్వరము.
... 98 పౌనల బనానాపండ్లు చేకూర్చునంత కాల్షియము.
... 2½ పౌనల కాబేజి చేకూర్చునంత సోడియము.
... 7 పింటులపాలు చేకూర్చునంత విటమిను.

జ్ఞాపకముంచుకొనుడు—వైకల్పు బిళ్లలలోని ముఖ్య ఖనిజ లవణములు ఆయోడిన్ ఆహారము, విటమిన్ 'బి' కలవు. అవి మీకు అధిక పోషణ, జీవము నిచ్చును. కొత్త ఆరోగ్యమును, బలమును చేకూర్చును.

నేటినుండి వైకల్పును సేవించుట ప్రారంభించుడు. ఫలితములకొరకు ఉపేక్షించవద్దు. అది మీ శరీరములో ప్రవేశించిన వెంటనే బలమును వృద్ధిచేయుట ప్రారంభించును. నిరాశులు నిశ్చలముగా నుండును. మీరు బలముగాను — యౌవ్వన చురుకుగాను—నుందురు. వైకల్పు యిప్పుడు త్రింగుటకు, తినుటకు బిళ్లలుగాగూడ దొరుకును.

ఉచితము! ఉచితగ్యాలనునకు నేడే వ్రాయండి. 'క్రొత్తఆరోగ్యము, సత్తువ, బలమును పొందుటెట్లు' అను ఉచితపుస్తకమును వ్రాయుడు. సుల్లర్ అండ్ కిప్సు (ఇండియా) లిమిటెడ్. Dept. 5393-L-12; 15 సుంకు మదిచిబిధి, మద్రాసు. (Vielkp)

మహా సూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది

తు॥ 1-కి రు. 5.

ఆర్వరసాయనశాల, ముక్త్యాల.

A WONDER OF A VILLAGE WOMAN

100% SON

(A BOON FOR SON WISHERS)

In 1915 a village woman of Padhiana Distt. Jullundur told me a medicine Ghar-Ka-Chirag which when taken by female within 3 months conception surely brings forth a male child. Tried since 25 years and 100 per cent success achieved. Reward Rs. 100/- if proved otherwise.

Just try and see its miracle. Price Rs. 4/- Postage extra. 3 (2-126)

Subedar S. S. SAUDHU, Military Pensioner, Premgali, LAHORE.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్ల బట్ట, నెమ్ముగొప్పి, ఋతు సంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

విజయ సింధూరము

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, కలూరు.

మీ గుండెలోగల పైత్యమును ప్రకోపించుము

రసభస్మమును వాడ నవస్థరము లేదు. మీ పదక నుండి బలముతోను ఉత్సాహముతోను దుముకగలరు

ప్రలేహము. మీ లివరులో నుండి రెండు పింటుల పైత్యరసము ప్రేగులలోనికి ప్రవహించుచుండవలెను. ఈ పైత్యరసము ధారాళముగా ప్రవహించనియెడల, మీరు తిన్న ఆహారము జీర్ణము కాదు. అది ప్రేగులోనే మిగిలిపోవును అందువల్ల విషేగ బద్ధకత మేస్తరుగను. దేహమంతయు విషమయమై నీరసము నిస్తేజము యేర్పడి ప్రపంచము దుర్భరముగా దోచును

పేడిమందులు బాక్కచిక్క సుఖమునే కలిగించును. ప్రేగులు కలిగినంత మాత్రమున అస్వస్థత తొలగిపోదు. ఈ రెండు పింటుల పైత్యరసము లివరులో నుండి ప్రేగులలోనికి ధారాళముగా ప్రవహించుటకు కార్తర్సు మాత్రలు ఉపయోగించును. అందువల్ల బుకకు మంచి చురుకుదనము కలుగును. ఇవి నిరపాయకరమైనవి. నిశ్చయముగా పనిచేయును. అయినను పైత్యరసప్రవాహమునకు అద్భుతముగా ఖేదన చేయును. మొదట్ల పెట్టెలో మీద కార్తర్సు లిటిల్ లివర్ పిల్స్ (Carter's Little Liver Pills) అను పేరు గమనించి కొనుడు. ఇతర నుండి బదు వాడవద్దు.

CARTER 22



ఎ. టోష్ అండ్ సన్స్ : : కలకత్తా.

"వివేకవతియగు బాలికకు
(నవీన) మార్గదర్శిని....."



రికార్డు మినియేచర్ రిస్టువాచి

ఆకర్షణీయ దృశ్యముగా నిర్మింపబడినది. అందమైన డిజైనుగలది. ప్రయోజనకరమైనదియు. ఎండ్రుకలోను ఏకీకరణీయము ప్రతిబాలికకు యిది మిక్కిలి తృప్తికరముగా నుండును. డిజైనులోను, కాలము సూచించుటలోను, ఆకారములోను, మనుగడలోను యిది నవీన స్త్రీకారుల శిల్పనైపుణ్యమునకు తార్కాణముగా నుండును.

ప్రశస్తమైన కీలెస్ వింద్ర్ మూవుమెంటు, నాన్‌మాగ్నెటిక్ ఎస్కేప్‌మెంటు, కాంపెన్‌సేటింగ్ నిబిలాన్స్ హెయిర్‌స్ప్రింగ్, 15 సిస్టలైన రూబీజాయిల్సు, అందమైన కేసులు, యెన్నో మంచి ఆకారములలో దొరకును. 8 సం॥ గ్యారంటీ. రోల్డుగోల్డు రూ. 65/- పురుషులకు రూ. 80/- ప్యాకింగ్, పోస్టేజి అధికం.

KHADER & YOUSUF BROS.,
GOVERNMENT CONTRACTORS
58/59, ARATTAN BAZAAR ROAD, MADRAS.

Godrej గోద్రెజ్ విలువగలవస్తువుల రక్షణకు

గోద్రెజ్ కంపెనీవారి యినుపపెట్టెను కొనుము. మీకు సాటిలేని గోద్రెజ్ కాపీటెంట్సురక్షణ చేకూరును. పలికూపాయి ఖరీదునకు కూడా గోద్రెజ్ ఇనుపపెట్టెవలన మీకు కలుగునవి:

ఎక్కువ రక్షణము - ఎక్కువ డిజైనుబలము, ఎక్కువ బరువు, బలము లభించును.



గోద్రెజ్ ఇనుపపెట్టెలు పగులకొట్టుటకు సాధ్యము కానివనియు, ఇతర పెట్టెలు పగిలినట్లుగా ఎంత పెద్ద దెబ్బలు తగిలినా పగలవనియు నిర్ధారణమైనది.

అగ్నిభయంలేని పెట్టెలు— పెద్ద మంటలలో పుస్తకములు, దెబ్బలు తగిలినను పగులరు. ఇవి ఎంత మంటలలోగూడ నిలచును. దెబ్బలు తగులుటం పగులగొట్టుటకు సాధ్యము కానివి

వాటర్ ప్రూఫ్ ఇనుపపెట్టెలు— పగులగొట్టుటకు సాధ్యము కానివి. పుస్తకములు పెట్టెలు—నిప్పువల్ల గాని దెబ్బల వల్లగాని భయంలేదు. ఇటికపెట్టెలు —ఇంట్లో నిల్వపుంచుకునే దుకు పెట్టెలు.

గోద్రెజ్ అగ్నిప్రమాదము లేని పెట్టెను ఆరు భాగములకు వేడిని లోపల వస్తువులకు తాకకుండా చేయబడినవి. గోద్రెజ్ పెట్టె పెద్ద మంటలలో వున్నను లోపలి వస్తువులకు ఏమాత్రము అపాయం లేదు.

ప్రతి గోద్రెజ్ పెట్టెకు బలమైనటువంటి మారు తాళములతో తీయుటకు వీలులేనటువంటి డబుల్ కంట్రోల్ "గార్డియన్" కలదు. గోద్రెజ్ తాళము రెండేసి తాళము చెవులు చొప్పున పంపబడును.



గోద్రెజ్ అండ్ బాయ్స్
మ్యానుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్.
కీళ్ళరహిత ఇనుపపెట్టెలు - తక్కువపెట్టెలు - ధనాభరణముల మందుపెట్టెలు - తక్కువ బరువుగల మరియు అలమారాలు - తక్కువ పెట్టెలు - పైబ్రర్ నుండుటకు తయారవాలు - పుస్తకపెట్టెలు - ఆఫీసు కాగితములు, ఇరుకుకాళ్లలు మందుటకు ఫ్యాన్సీ. పేకిటీ తాళములతో అమర్చబడిన లాకర్స్, ఇంప్లిగ్నస్ తాళాలు పనిచేయ్యు తక్కువ మరియు మోయదగిన పెట్టెలు
హెడ్ ఆఫీసులో యుద్ధప్రమాదము తగ్గుటకు చేయబడ్డ ఏర్పాటులు
163-బి, బ్రాడ్వే, : : మదరాసు.
హైదరాబాదు (దక్కన్) 1289 అబిడ్ రోడ్.

స్టాలిన్గ్రాడులో జర్మనుల నిస్సహాయస్థితి

సైనికసహాయము వచ్చు అవకాశములేదు

మాస్కోరంగంలో ముఖ్యస్థానము రషియనులవశమైనది

మాస్కో, డిశంబరు 18:—

స్టాలినుగ్రాడు రంగములోని జర్మనులకు సైనికసహాయము వచ్చు ప్రయత్నము విఫలమైనదనుటకు విస్ట్యులా వద్ద భగ్నమైనది కనుక, వారిస్థితి ఇప్పుడు చాలా శోచనీయముగా నున్నది.

సైనికసహాయము రానిది, స్టాలిన్‌గ్రాడునగరములోని జర్మనులను అచ్చట వారు నిర్మించుకొన్న దుర్గశ్రేణులు ఈ చలికాలము ముగియువరకు రక్షింపజాలవు.

స్టాలిన్గ్రాడురంగం

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో ఇట్లు కలదు:—

"డాన్‌వంపునకు వాల్గానకు మధ్యగల ప్రదేశములో ఇరికిపోయిన తమసేనలకు బయటినుండి సైనిక సహాయము పంపుటకు జర్మనులు విస్ట్యులావద్ద చేసిన గొప్ప ప్రయత్నము ఫలవంతము కాకపోవుట ఎన్నదగిన విషయము.

శత్రుసేనల స్థితి

సైనికసహాయము రాకుండ స్టాలిన్గ్రాడు నగరమును శత్రువులనిలుపుకొనగలుగుట సందేహాస్పదము. వేసవి వచ్చువరకు స్థిరపడి యుండుటకు గాను నగరములో భూగర్భమున నివాసములను మంచి దుర్గముల వలెనున్ను నిర్మించుకొనెను గాని క్రొత్తసేనలు రానిచో, అంతకాలము, దివదినవిజృంభణ మగుచున్న రషియనుల ధాటికు ఆగజాలదు. చుట్టుముండ్లతీగెలు, మందుగనులు, మధ్య దుర్గాకారమున రక్షణ నిర్మాణము- ఇట్టివి నగరములో శత్రువులకు అనేకము కలవు. వీటి మధ్య రాకపోకలకుగాను భూమిలో పలరహస్యములగు దారులు కలవు. కాని ఎన్ని యున్నను క్రొత్తసేనలు రానిది నిష్ప్రయోజనము.

వాల్గానదిమీద స్టాలిన్‌గ్రాడులో స్థితిగతులు ఈరీతిగా నున్నవి. డాన్- వాల్గా బంధం అన్ని వైపుల శత్రువులకు దుర్భేద్యముగా నున్నది. విస్ట్యులావద్ద శత్రువును ఓడించిన రషియనులు విజయమును సాధించుచు ముందుకు పోవుచున్నారు.

ఐతే ఈ డాన్‌వాల్గా బంధములో ఇమిడిపోయిన జర్మను సేనలు చాలా పెద్దవి. సుమారు 22 డివిజను లుండును. వీటిని నాశనముచేయుట క్రమముగా జరుగవలసినపనియే కాని నిమిషములమీద జరుగునదికాదు"

క్రొత్తరషియుసంసేన

స్టాలిన్‌గ్రాడునగరములో శత్రువులు అంతపటిష్ఠముగా నున్నను క్రొత్త రషియను సేనలు ఇచ్చటికివచ్చుటవల్ల క్రమముగా వాటిని స్వాధీనపరచుకొనవలసివచ్చునది. ఉభయపక్షములును ఫిరంగిగుండ్లవర్షము కురిపించుచుండుటచేత ఉభయులకాల్బలము లను భూగర్భనివాసములలో దూరెను. తమ రక్షణస్థానములమధ్య భూమిలో రహస్య మార్గములను ఏర్పరచుకొనుటలో ఉభయపక్షములు నిమగ్నమైయున్నవి.

రషియా ప్రకటన

రషియను ప్రకటనలో ఇట్లుకలదు:—

"స్టాలిన్‌గ్రాడు నగరములో ఉత్తరభాగమున ఫ్యాక్టరీల ప్రదేశంలో శత్రుసైనికులతోనహా ఆరుశత్రురక్షణస్థానములు క్రేల్చివేయబడినవి.

డాన్‌వంపు ఉత్తరభాగమునను, డాన్‌వంపు దక్షిణపుకొనకు సమీపమున నున్న కాటల్నికోవో ప్రదేశములో వెర్ఖ్నిఖమ్స్కి చుట్టుప్రక్కలను శత్రువు గావించిన తిరుగుదాడులన్నిటిని తరలించి క్రొత్త స్థలములను రషియను లాక్రమించుకొనిరి"

స్మాలెన్స్కు రంగం

రెజెవు వ్యాస్మాలనుండి పడమర వెలిల్యూకీవరకు గల త్రికోణాకార ప్రదేశములో యుద్ధము రానురాను తీవ్రత వహించుచున్నది. జర్మనుల తిరుగుదాడు లింతవరకు వారికి అనుకూలించలేదు. చాలాచోట్ల రషియనులు ముందుకుపోయిరి. రెజెవు వెలికీల్యూకీల మధ్య బియలీ అనుచోటువరకు రషియనులు త్రోసికొనివచ్చిరి. ఇప్పుడిచ్చట యుద్ధము జరుగుచుండుట ఈ రంగంలో శత్రువుయొక్క బలహీనతకు చక్కని నిదర్శనము.

మాస్కో రంగం

మాస్కోరంగంలో, రెజెవునకు రెజెవుకు దక్షిణమున వ్యాస్మాసను మధ్యగల రైలుమార్గము సమీపమున గల అతిముఖ్య స్థలము జర్మనుల చేతిలోనుండి జారిపోయెను. ఇది రషియనులవశ మగుటవల్ల ఈ రైలు మార్గము ఇదివరకుకన్న ఇంకను ఎక్కువగా వారిస్వాధీనమునకు వచ్చును. వెయ్యిగుంది శత్రుసైనికులిచ్చటియుద్ధములో మరణించిరి.

కాకససు రంగం

కాకససు పశ్చిమ భాగంలో నల్లసముద్రపు కోస్తాలో టుయాప్సీనద్దను మరొకచోటను రషియనులు సంరంభించినికొన్ని స్థలములలో అడుగు పెట్టిరి.

శత్రు విమాన నష్టం

డిసెంబరు 17 వ తేదిని కూలిన శత్రు విమానములు 99.

జర్మను విమాన సంరంభం

స్మాలెన్సు, మాస్కో రంగములలో వాతావరణము బాగుపడుటవల్ల జర్మనులు విమానముల నెక్కువగా వాడుచున్నారు. అట్లు చేసియు రషియను కాల్బలమును అరికట్ట గలుగుటలేదు.

ఆల్బేనియావట్ల రషియా సానుభూతి

మాస్కో, డిసెంబరు 18:—

తనపై ఇటలీ పరిపాలనను తొలగించుకొని స్వాతంత్ర్యము సంపాదించుటకు పాటుపడుచున్న ఆల్బేనియాపట్ల రషియా సానుభూతి కలిగియున్నదని రషియా విదేశాంగ మంత్రియగు మాలటావుగారు ప్రకటించిరి.

నైరృతి పసిఫికు

కొత్తరకం బాంబుల ప్రయోగం

జపానునావల నష్టం

లండను, డిసెంబరు 18:—

న్యూగినీయందలి రాయిటర్ ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

న్యూగినీయందలి బూనాపద్ద జనరలు మాకార్థరుసేనలు ఆఖరి జపానుస్థావరములను చుట్టివేయుచున్నవి. మిత్రమండలివారి వశమున నున్న బూనాగ్రామమునకును జపానువారి వశమున నున్న బూనా మిషను మధ్య ఒక కయ్యపల్చమున కొబ్బరితోపులలో ఘోరయుద్ధము జరుగుచున్నది. ఈ ప్రాంతము నుండి జపానువారిని వెళ్లగొట్టి వారి ఆహారకొఠారులను మిత్రమండలి సేనలు పట్టుకొనెను.

క్రొత్తరకపు బాంబుల ప్రయోగము

నైరృతి పసిఫిక్ ప్రాంతములో 'పారషూట్ ఫ్రాగ్‌మెంటేషన్ బాంబులు' అను క్రొత్తరకపు బాంబు లుపయోగింపబడెనని మిత్రమండలి అధికారులు ప్రకటించిరి. భూమికి తగులగానే యివి పందలకొలది చిన్నముక్కలుగా బ్రద్దలగును.

మిత్రమండలివారి ప్రకటన

నైరృతి పసిఫిక్ అధికారులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

బూనాప్రాంతము : శత్రువు తీవ్రముగా ప్రతిఘటించుచున్నను మన సేనలు శత్రువులను క్రమక్రమముగా చుట్టివేయుచున్నవి. మన విమానములు భూసేనలకు తోడ్పడుటకుగాను శత్రువులపై దాడులు గావించుచున్నవి. రాత్రిసమయమున ఒక శత్రువిమానము మన స్థావరములపై దాడిగావించెను.

సలామువా : మన కాపలా సైనికులు మిత్రులకు దేశవాసులను రక్షించుచు శత్రు స్థావరములపై యథాపూర్వముగా ఒత్తిడి చేయుచుండెను.

న్యూహెబ్రిడీసు : మిత్రమండలివారి సాయుధ పరిశీలన విమానములు ఒక శత్రు పరుకుల నావపై బాంబులు గుప్పించెను.

న్యూబ్రిటను : మిత్రమండలివారి గొప్ప రకపు విమాన మొకటి ఒక శత్రు డిస్ట్రాయరుపై (యుద్ధనావ) బాంబులుచేసెను.

టెమర్ : మన మధ్యరకపువిమానములు శత్రువుల వశమున నున్న మిండీలో పట్టణముపై దాడిగావించెను.

7 జపానునావల నాశము

వాషింగటను, డిశంబరు 18:—

పసిఫిక్‌లో మిత్రమండలిజలాంతర్గాములు యుద్ధనావలకు తోడ్పడు 7 జపానీసునావలను ముంచివేసినట్లు అమెరికను నౌకాశాఖవారు ప్రకటించుచున్నారు. మునిగిపోయిన జపానునావలు: ఒక పెద్ద నూనెనావ, ఒక పెద్ద సరుకులనావ, ఒక మధ్యరకపు నూనెనావ, రెండు మధ్యరకపు సరుకులనావలు, ఒక మధ్యరకపు రవాణానావ, ఒక ట్రాలరు.

రూ 60,000 ల ఆభరణాలు
యిచ్చివేయబడుచున్నవి

మా మినర్వాగోల్డు అందరికి తెలియుటానికి ప్రస్తుతం, 6 తులాల మినర్వాగోల్డు, ఒకజత చెవిపోగులు ఒకజత ఫాన్సీగాజులు, 2 ఉంగరాలు గల ఒక శాంపిలు సెట్టును యీతగ్గింపు తీసివేయక మునుపే వ్రాసుకొనువారికి, యిచ్చివేయ నిశ్చయించుకొంటిమి. ఈ బంగారం నీటురాతిపై అసలు బంగారంవలె వుంటుంది, అసలు బంగారముతో కలుస్తుంది. బొమ్మలుగల క్వాటలాగు, పూర్తివివరాలు ఉచితం. H (2-118)

MINERVA GOLD CORPORATION.
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.



వాజీకర

ధాతుపుష్టికి బలానికి

ఎక్కువ చదువు, ఆలోచనవల్ల కలుగు తలదిమ్ము రాకుండ చేయును.

• శుక్రతనపుచేష్టలవలనకలుగు జబ్బులన్నిటిని పోగొట్టును.

ములబాగ్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బాలాజీ, మదరాసు

Allenburys
Glycerine & Black Currant PASTILLES
అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P2-37

జండు
బాలామృతము

బలహీన పిల్లవాడు

పుష్టిని, బలమును ఆరోగ్యమును నిచ్చును.

ధర బుడ్డి 1-కి రు. 0-12-0.

క్యాటలాగు కావలసినవారు ఈ క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

మదరాసురాజధాని ఏజంట్లు:—

దామోదర్ అండ్ కంపెనీ,
92 పెరుమాళ్ మొదలివీధి, చిన్నఅమ్మకుడిపద్ద, సావుకార్‌పేట, మదరాసు.

గర్భ బహిష్టు

నివారణకు, దంతతీతలకు, బాధనివారణకు, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా బాగుపరచు రు. 4-4-0. శాశ్వతపరిహారమగా 6 మాసములకు రు. 1-4-0. ప్రాణము, కులభయంలేని ప్రసవము 24 గంటలలో భ్రాంతిప్రాణము. రు. 2-5-0. కాంట్రాక్టుకాదు తీసికొనవచ్చును. ప్రత్యేకపద్ధతి మూర్ఖ గర్భస్రావము చూడుడు. బాబులు యింగ్లీషులో వ్రాయుము.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri)
Branch: 70, CORNWALLIS ST., Calcutta.

ఆరోగ్యమే
మహాభాగ్యము!

మంచి ఆరోగ్యమే గొప్ప అదృష్టము.....

అని కృష్ణచిన్ బాబు చెప్పుచున్నాడు

"ప్రతిరోజు వేలకొలది ప్రజలు ధనమును గోల్పోవుదురు" అని కృష్ణచిన్ బాబు చెప్పును. "వారిని అసమర్థులనుగా చేయు నొప్పులను, బాధలను సహింతురు. బాధతో పడకచేసినచో, రొక్కపు బహుమతిని పొందగల అవకాశమును పోగొట్టుకొందురు. మీరు వీరివలె చేయకుడు."

ధనార్జనమునకు, మీకు దేహదార్ఢ్యము కావలెను. మంచి ఆరోగ్యమునకు, ప్రతిరోజు ముందు, టీతో గాని లేక ఒక గ్లాసు వేడినీళ్లతో గాని, ఒక స్వల్ప మోతాదు, కృష్చిన్ సేవించుటే వివేకమైన పని. ఈ ఆరు లవణములయొక్క సమ్మేళనమువలన, శరీరములోని అవయవములపై చురుకుదనము గల్గి, అవి అవయవములు పనులను సక్రమముగా నిర్వర్తించునట్లు జేయును. క్రూచిన్ రక్తమును సుద్ధపరచి, మీ పనులను, మనోధ్యాతను చెరచు కల్మషములను పోగొట్టును. ఇప్పుడే ఒక కృష్చిన్ సీసాను, మీ కమిస్టులవద్ద నుంచి గాని లేక స్టోర్సు, లేక బజారునుంచి గాని తెప్పించుకొని మీరు యెంత త్వరలో ఆరోగ్యవంతులగుదురో చూడుడు.

క్రుశ్చన్ సాల్ట్సు
Kruschen Salts

పరిస్థితులు చక్కబడినపుడు రవాణాలు ప్రారంభింపబడును

వాటికి ఎట్టి స్వాగత మివ్వబడును!

HUNTLEY & PALMERS'
BISCUITS
READING • ENGLAND ESTABLISHED 1826

ప్రతిదినము దంతధావన చేయుటకు ప్రఖ్యాతి వహించిన
బాలాంజనా డిపో వారి
"భాస్కర్ వండ్లపొడి"
విడిపొట్లము 1-కి రు. 0-1-0
కాకినాడ స్టాకిస్టులు :
చిట్టూరి రంగయ్య అండ్ సన్సు
పనలపూడి సత్యంగారు
రాజమండ్రి స్టాకిస్టులు :
అరవ రామస్వామి అండ్ సన్సు
ప్రతిపట్టణములో స్టాకిస్టులు కావలెను
వివరములకు, డిస్ట్రిబ్యూటర్లు:-జగదీశ్ & కంపెనీ, కాకినాడ.

40 లక్షల రూపాయిల ఆస్థులు కలిగియున్న
"ఆంధ్ర" భీమా పట్టాలు యీ క్లిష్ట సమయములో
మీకు రక్షణ యొసగుచున్నవి
మామూలు ప్రజలకు యుద్ధపరిస్థితులలో గూడ అదనపు ప్రీమియం లేదు
భీమా చేయువారికి చక్కని సలహాలు ఉచితముగా యివ్వబడును
నేడే వ్రాయుడు :
ది ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
బందరు.
సమర్థతగల ఏజెంట్లకు చక్కని అవకాశములు ఉన్నవి.
మా ఆఫీసులు :
బరంపురం (బెంగాల్) పర్లాకిమిడి (గంజాం) లాహోర్, నాగపూర్, మద్రాసు, [illegible]

గర్భినోల్ (రిజిష్టర్డు)

గర్భాశయ సంబంధమైన జబ్బుల కన్నిటికి శ్రేష్ఠమైన ఔషధము. నలభైలక్షల డాక్టర్లకును, వ్యాధిగ్రస్థులకును తృప్తిగలిగించినది. ఒకసారి ఉపయోగించినచో దీనిగుణమును తెలుసుకొందురు. కమిస్టు లందరివద్ద కొరకును.

విజయ ఫార్మసీ, తిరుచూరు.
VIJAYA PHARMACY, TRICHUR.

AFTER MALARIAL FEVER



మలేరియా జ్వరం తర్వాత

ఏంజియర్స్ ఎమల్షన్ Angier's Emulsion లో జలుబు క్రొవ్వేమిలేదు. అది తయారు చేయబడునప్పుడు చేతితో కాగబడదు. అందుచేత దానిని అగ్నికులాలవారు వాడవచ్చును.

ANGIER'S EMULSION



వెంటనే కావలసినంత పవరుకు!

Exide

Local Agents:—
THE GENERAL ELECTRIC Co. (INDIA) LTD.
MAGNET HOUSE, Mount Road, Madras,
& at Bangalore, Coimbatore & Hyderabad.
స్టార్టు చేయుటకు & లైటుకు (657

జ్యోతిష సాముద్రిక ఫలములు

మీ కుడి అరచేతి ముద్రను గ్రేర్లు నిశాలంగావుంచి ముద్రించి పంపిన యెడల మీ జీవితంలో జరుగు కొప్ప హెచ్చరికలు; వర్తమానం, సంవత్సరం వరకు జరుగు కష్టసుఖములు క్రాని పంపుటకు రు 2/- లు. జాతకం లేక జనన సైనా నక్షత్రం ఏదో ఒకటి పంపినవారికి జ్యోతిషశాస్త్రరత్న పంచవర్ష ఫలితం మాసవారీ రు 2/8 లు. వారం వారీ రు 10/- లు; తపాలా ప్రత్యేకం 5 ప్రశ్నలు రు 1-4-0.

పురుషోత్తమా చారియర్ రవిజ్యోతిష నిలయం,
నర్సాపురం వా. గో.

గ్రిమాల్ట్స్ సిరప్
బిడ్డలకు యువకులకు
పళ్లలు-రొమ్ము వడికిరం-రొంప-వైన్యం-నయంచేస్తుంది. జీర్ణవ్యాధినుంచి కాపాడుతుంది.
DISTRIBUTORS FOR INDIA: SMITH STANISTREET & Co. Ltd.
CALCUTTA - BOMBAY - AMRITSAR - LUCKNOW

మనవి

ఇదివరలో మా తరపున రిప్రజెంటేటివులుగ చాలకాలము నుండి పనిచేసిన పట్టల వెంకప్పశాస్త్రి (యస్. బి. శాస్త్రి) గారు, కొద్దికాలము మాత్రము పనిచేసిన శేషాప్రగడ ప్రకాశరావుగారు, మా ఆఫీసులో పనిచేసిన మునకాల యల్లయ్యగారు, మా వద్ద పనిచేయుటలేదు. వారికిని మకును ఏవిధమైన సంబంధములేదు గాన మా కాంతాదారులందరును వారితో ఎట్టి లావాదేవీలు జరుపకూడదనికోరుచూ మా అభిమానులను, కాంతాదారులను మాతోనే వరాపకి లావాదేవీ జరుపగోరుచున్నాము.

ఈశ్వరఫార్మసీ, పి. బి. 127 మద్రాసు.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, నాచకురుపులు, శుక్లసష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.
తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.
శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.
కేటలాగు ఉచితము.

పత్రికాసంపాదకుల స్థాయిసంఘ సభ

బొంబాయి సమావేశం విశేషాలు

బొంబాయి, డిసెంబరు 18:— నేడు పగలు 11గంట కు బొంబాయిలో కె. శ్రీనివాసనుగారి అధ్యక్షతకింద భారత పత్రికలసంపాదకుల స్థాయిసంఘసభ భారత వర్తకసంఘమువారి కార్యాలయములో ప్రారంభమైనది. స్థాయిసంఘ సభ్యులు పెక్కుమంది హాజరైరి. ప్రత్యేకముగా ఆహ్వానించబడినవారిలో ఛీఫు ప్రెస్ అడ్వయిజరు, బి. జే. కిర్భాయి, ఎం. సి. సమ్మదరు (లీహారు) గార్లు సభకు వచ్చిరి.

పత్రికలకు కాకితాలు

పత్రికలకు కావలసిన కాగితములకరవును, వాటి ధరలు పెరుగుటను, అందువలన కలుగుచున్న కష్టములను గురించి వచ్చిన నివేదికలను గురించి సభవారాలోచించిరి.

చిమూరు సంఘటనలు

మధ్యాహ్నము ఫలాహారము లైనపిమ్మట శ్రీమతి లీలావతి, చునీలాల్ మెహతా పతిగార్లు మొదలైనవారు సభకు వచ్చిరి. వారు మధ్యరాష్ట్రములో చిమూరులో జరిగిన సంఘటనలను గురించి, సభవారికి తెలియజేసిరి. దీనిని గురించి ఈ సభవారు దొరతనమువారికి వ్రాసెదరని అధ్యక్షుడు వారికి వాగ్దానము చేసెను.

సాయంకాలము అఖిలభారత యుద్ధప్రచారణ సంఘము నాకు సంపాదకుల స్థాయిసంఘసభకు వచ్చినవారి గౌరవార్థము విందుచేసిరి.

రేపు మరల సభ జరుగును.

సైనికవిన్యాసములు

(2-వ పేజి తరువాయి)

సైనికుల ఓర్పు

ఈ విన్యాసములందు సైనికుల ఓర్పు సహనశక్తి పూర్తిగ పరిశోధింపబడెను. నిద్రాహారాలు లేక రాత్రులందు సంచారం చేయుచు, 'యుద్ధం' చేయుచుండవలసి వచ్చెను. ఒక సైనికదళమునకు 48 గంటలు నిద్రలేదు. నిజంగా యుద్ధంలో స్థితి యిట్టే యుండును.

సైనికుల లారీలు, ట్రక్కులు, టాంకులు దారి పొడుగున రోడ్లు ప్రక్కను అకస్మాత్తుగా చెట్లచాటున, రంగులలో కప్పి యుంచబడెను. రాత్రులందు యుద్ధం, విషవాయు నిరోధసాధనము, సశస్త్రచక్రాలూరు దళములు అతివడిగ బయలుదేరి యింకో చోటికి దూరంగాపోవుట, మన్నగ పనులన్నీ సాధనంచేయబడెను.

విమానదళము పొల్లాచ్చపురము నేలపై సైనికులపై డైవు బాంబింగు కూడ చేసిచూపబడెను.

రవాణాసౌకర్యాల పరీక్ష

యుద్ధరంగంలోనుండు సైనికులకు కేంద్రంనుండి బట్టలు, మందుగుండు, ఆహారం, పెట్రోలు సప్లయి రవాణాలుకూడ పరిగ జరుపబడెను. యుద్ధరంగంలో జెబ్బతిన్న వారిని కేంద్రానికి వడిగ రొంపోవు శిక్షణ యొసంబడెను.

వార్తలను వంపడం

ఒక రంగంనుండి యింకోరంగానికి, కేంద్రానికి సందేశాలు రేడియోద్వారా, టెలిఫోను, మోటారు సైకిలు జార్తాహరుల ద్వారా పంపబడుచుండెను. యుద్ధనిరోధముగా పనకొట్టబడిన వంతెనలు రోడ్లు తిరిగి త్వరగ కట్టుట, సేవరులు ఇంజనీరింగు శాఖవారు చేయుచుండిరి.

నేల ఫిరంగులు, విమాన విధ్వంసక ఫిరంగులు, ఫిగ్నల్సు, కాల్బలము, సశస్త్ర మోటారు దళములు సైన్యంలో అన్నిశాఖల వారును, సరిగ యుద్ధంలో పాల్గొన్నట్లే పాల్గొనిరి. వాన కురియు చుండుటకూడ యీ ఆటలకు వాస్తవికత నలవరచెను.

సమాలోచన

'యుద్ధం' ముగిసినాక అంపైరులు, డైరక్టింగుశాఖ ఉద్యోగులు ఒకచోట చేసి జరిగిన దంత క్రోడీకరించి చూచుకొని, సైన్యాలేమయిన లోపాలు చేసినచో తెలిసికొని సవరింతురు.

జెనరలు వేవెలు అభిప్రాయం

ఈ విన్యాసముల ఫలితంగా, లక్షణ సైన్యం అన్ని విధముల ప్రమాదముల నెదుర్కొనుటకు సిద్ధంగా నున్నట్లు రుజువుచేసెనని, జనరలు వావెలుగారు విలేకరులతో ప్రసంగించినపుడు చెప్పిరి.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసెంబరు 19:— 12-30 గం.

పవరను 1-కి	(బోరుధర)	46-8-0
పవరను 1-కి	(చిల్లరధర)	46-12-0
పెట్లా బంగారు	(తులం)	63-0-0
గోల్డుమూహా తులము 1-కి		62-6-0
నీమవెండి తులము 100-కి	(రెడి)	99-0-0
బారు వెండి	,, (వాయి)	
వెండి తులం 1-కి		1-0-0

విధ్వంసక చర్యలు

కాంగ్రెసువేరట జరుగుచున్నది

పోలీసు పరేడులో గవర్నరుగారి ప్రసంగం

మదరాసు గవర్నరు సర్ ఆర్థర్ హోప్ గారు రాజుగారి పోలీసుపతకములు నిన్న ఆర్చీదళములకు పతకములు ఇండియన్ పోలీసుపతకములు నిన్న సాయంత్రం బ్యాంక్వెటింగుహాలులో ఆ గౌరవపతకములు పొందినవారికి బహూకరించిరి.

గవర్నరు ఉపన్యాసం

పతకముల ప్రదానము తరువాత మదరాసు గవర్నరుగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

అల్లరులు

యుద్ధసమయములో పోలీసులకు పనిభారము ఎక్కువగుట తోపాటు రాజధానిలో కొన్నిచోట్ల యిటీవల అల్లరులు ప్రారంభమైన కారణమున పోలీసుల పనులు ఎక్కువైనవి. ఇటీవల ఉద్యమమునకు సంబంధించిన అల్లరులు సాధారణమైన సాంఘిక అల్లరుల వంటివి కావు. ఉద్యమము యీలాగు పరిణమించునని కాంగ్రెసు నాయకులు ఊహించి యుండక పోయినను కాంగ్రెసు పేరయీ విధ్వంసక చర్యలు సాగుచున్నవి. అడవి చిచ్చు వంటి యీ విప్లవోద్యమము ఎక్కడెక్కడ వ్యాపించగలదో ఏ విధముగా పరిణమించి తెండగలదో ఊహించుట అసాధ్యము.

గూండాలు

శాసనోల్లంఘనోద్యమం ఎంతకట్టుబాటుతో సాగింప నెంచినప్పటికిని గుండాతుంటరులు అల్లరులకు అవకాశముగా చేకొన యత్నించుట సహజము.

మన రాజధానిలో చాలామంది ప్రజలు యీ ఉద్యమంతో ఎక్కువగా సంబంధం చేసుకోకపోవటంచేతను ఉద్యమమునపాల్గొనుచున్న వారిసంఖ్య కొద్దిగానుండుటచేతను త్వరలో అల్లరులను అణచ వీలయ్యెను. ఈ సందర్భమున పోలీసువారు చూపిన ధైర్యాన్ని ప్రశంసిస్తున్నాను.

మద్రాసుకు బియ్యం సప్లై

బెజవాడనుండి ఎగుమతి

మదరాసు, డిశంబరు 18:— బెజవాడలోని ధాన్యము కొనుగోలు ఆఫీసరు శనివారం 8 నుండి 15 వ తేదీలలో మొత్తము 17000 టన్నుల బియ్యం దుచేసెరి. ఇందు 12000 టన్నులు కొన్నారు 5000 దాచుకొన్నవారివద్దనుండి బలవంతంగా తీసుకున్నారనియు తెలియుచున్నది. ఇందు మదరాసు నగరానికి 2000 టన్నులు మిగిలినవి సింహళం, కొచిన్, త్రివాంకూరులకు పంపబడును.

రైల్వే అధికారులు యీ ఉద్యోగి పంపే సరకునకై రవాణా సౌకర్యము లొసంగిరి.

బియ్యం ఎగుమతి నియమాలు

మదరాసు రాష్ట్రంలో ఒకచోటనుండి యింకోచోటికి బియ్యం పరిధాన్యం ఎగుమతి చేయుటకు అనుమతి పత్రాలు బెజవాడ, తంజావూరులం దున్న గ్రెయిను పర్చేసింగు ఆఫీసులవద్దను, కందులు, పెసలు మున్నగు కాయధాన్యాలకు అనుమతి జిల్లాకలెక్టరులు టాక్సు ఆఫీసరులవద్దను బడయవచ్చునని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

రాకపోకలు

మదరాసు డిశంబరు 19:— గవర్నరు సలహాదారు సర్ హెచ్. హూడ్ గారు సివిలు సప్లయిల కమిషనరు మిస్టర్ స్కాట్ బ్రౌనుగారు ఆహారపదార్థముల సరఫరా సమావేశమున హాజరై ఢిల్లీనుండి నిన్నరాత్రి చెన్నపురికి తిరిగి వచ్చిరి. కొచ్చిదివాను ఏ. యస్. డబ్ల్యూ. డిక్సన్ గారు ఢిల్లీనుండి నిన్నరాత్రి మదరాసుకు వచ్చిరి. యల్. బి. గ్రీస్ గారు నిన్నరాత్రి ఉత్తరమండలమునకు శ్రీ. యం. పి. పాయి, జి. యస్. స్ట్రాతీగార్లు బెంగ్లూరుకు వెళ్లిరి. డా॥ పి. సుబ్బరాయన్ గారు ఆలహాబాదు నుండి నిన్నరాత్రి చెన్నపురికి తిరిగి వచ్చిరి.

శ్రీ ఓరుగంటి వేంకటసుబ్బయ్యగారి విడుదల

నెల్లూరు, డిశంబరు 17:— శ్రీ ఓరుగంటి వేంకటసుబ్బయ్య బి. ఎ., యం. యల్. సి. గారు నెల్లూరు జైలులో డిటెన్యూగా యుండిరి. ఆయన కుమారుడు శ్రీ వేంకటేశ్వర్లుగారు చనిపోయినందున తండ్రి వెంకటసుబ్బయ్యగారిని విడుదల చేసిరి. వీరు నెల్లూరునకు నిన్నరాత్రి వచ్చిరి. (స్వ. వి.)

ఉచితం

మీ స్వస్థానంలోనే పెట్టుబడిలేకుండా, తీరికసమయంలో నెలకు రూ 75 లు మొదలు రు 250 ల వరకు గడించగోరు వారు పూర్తి వివరాలకు వ్రాసుకొనుడు. ఉచితంగా సంపబడును. N (2-108)

MODERN G. INDUSTRIES,
(A. Pt.) P. B. 203, LAHORE.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. ఫీవర్ & స్లీపును వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడుడు.

లివరైట్సు కంపెనీ
హెడ్ ఆఫీసు: రాజమండ్రి.



పోస్టేజి 8 అణాలు

టి.సి.యస్. గినిన్ మెటల్ చైన్సు 1కి రూ 8. 2 గ్యారంటీ
క్యాటలాగు పుచితము

టి.సి. నాగలింగప్ప అండ్ కో
289 చాట్ టామ్ రోడు, పి.టి.మద్రాసు.
శ్రీ కె. యస్. తిమ్మప్ప శెట్టిగారు,
ఆఫ్రికన్ షాప్ బిల్డింగు, బెజవాడ.

సవామేహం - పొడలు

సవామేహము, మేహపొక్కులు, మచ్చలు, నర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటకు

పాలసుగంధి లేహ్యము

20 కుపి డబ్బి రు. 1/8/- పి.సి. రు. 0-7-0

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదనిలయం, పెరిదేవి, నెల్లూరుజిల్లా.

బహిష్టు— పీరణంకల్లనైనా, నలుతరబడినా నిలచిపోయినన్నీ 1 కు మా కి (రిజిష్టర్డు) గ్యారంటీగా ఆపరేషండా యథావకారంగా ఋతుస్రావమును చేయుచున్నది. సంతానసిద్ధికాకపోయినా పనిచేస్తుంది. రూ. 3/- (పోస్టేజి 9 అ. వేరు.

Mrs. P. DEVEE, F. D. S., (M.A.)
Chenditolla (Russa), Tollygunge
CALCUTTA.

క్రొత్త జీవితము

అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి

అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీ క్రొత్త విధానమువల్ల సంవత్సరములతరబడి అనుభవించిన బాధను మర్చిపోదురు. షుగరు మెలిటస్, 20 వత్సరాల్లోపు వారికోసము. అది కుప్రసిద్ధమైన ద్యుల్యలచేత ఫార్సుచే యబడినది. తారతమ్య గురుత్వము (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ సర్కారును గట్టించుట.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

DIAMELIN DIABETES

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: ఆస్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములుంగల ఉచిత క్యాటలాగునకు డయామెలిసుకు, పోస్టుబాక్సు, నెం. 55, ఢిల్లీకి వ్రాసుకొనుడు.

బెంగాల్ నాగపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్.

(ఇంగ్లాండులో స్థాపింపబడినది)

నోటీసు

క్రిస్టమస్ క్రొత్త సంవత్సర ముక్కరు మామూలుగా యివ్వబడుచున్న రేట్ల తగ్గింపు యుద్ధ పరిస్థితుల మూలముగా యీ సంవత్సరము యిచ్చుటకు వీలుపడదు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు.

విలాసవటి

(నిగ్రహశక్తికి)

వృద్ధాప్యములనగాని, గురలవాట్లవల్లగాని, అమితక్రమవల్లగాని, నిగ్రహశక్తి తగ్గిపోయినవారికి యీమాత్రలు వరప్రసాదము వంటిది.

ఈ మాత్రలు వాడుటవలన, నిగ్రహశక్తిని బడసి, సంసార సౌఖ్యములను పూర్తిగా అనుభవింపగలరు.

అధైర్యపడక, తిరిగి యౌవనవంతు లగుదు.

20 మాత్రల డబ్బీ రూ. 1-8-0.

ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.

ఏజెంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పార్కుగోడ్డు, బెజవాడ.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము.

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిష్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

బహిష్టు తిరిగి ప్రారంభమగుచుంది. మొట్టమొదలా ఋతుస్రావమును చేయుచున్నది. కర్మ నిరోధానికి బట్టమైన మందు. రూ. 2-8-0. జాబులు ఇంగ్లీషులో వ్రాయగోరండి.

Dr. B. K. BHADURY, Sirajganj
(Bengal) B. A. R.

జన్మ నిగ్రహం

సుఖజీవనమును లంటకుండుటకు, జన్మ నిగ్రహమునకు అమెరికన్ రబ్బరు సాధనములు వాడుకొనవచ్చును. స్త్రీలది రు 2-9-0. పురుషులవి 6 పెట్టె రు 2-8-0 కేటలాగు ఉచితము.

Dr. A. S. Murthy, Chicacole.

సెల్లర్స్ లోటస్ హనీ
కంటిజబ్బు, అజీర్ణం, బాధలు, పైత్యము అనేకమైన చికిత్స. కమిస్టు లందరివద్ద దొరకును. పుష్కరము ఉచితము. అనుకరణములు జాగ్రత్త—సెల్లర్సునే కొనుడు.
ప్రొప్రయిటర్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు.

అంధ్రుల నాంధ్రులు ప్రోత్సహింపక మరెవరు?



నూతన విద్యుచ్ఛక్తి యంత్రముచే శాస్త్రోక్తపద్ధతిని శ్రేష్ఠమైన ముక్కుడ్డములు తయారుచేసి ప్రజామోదము బడసిన రాధాబ్రదర్సు ఆంధ్రులు గాక మరెవరు?

RADHA BROS.,
2/174 Broadway, MADRAS.

డాక్టర్ జి. మొరుకలరెడ్డిగారి

యౌవనవర్ధని

బలవృద్ధికి వీర్యవృద్ధికి వీర్యస్తంభనకు స్వప్నస్ఖలనము నిల్చుటకు దివ్యమైనది.
21 మాత్రలు రు: 1-0-0

లిక్విడ్ ఆఫ్ గులార్

లోపములు, జైటిములు, బాధతో కూడిన పలలు, రక్తమలలు మొదలగు సమస్త మూలరోగములకు శ్రేష్ఠమైన టానిక్కు.
4 బౌ॥ సీసా రు. 1-8-0

అన్నిచోట్ల యేజంట్లు కావలెను

P. N. గురువప్ప అండ్ కో.,
9, గోడౌన్ స్ట్రీట్, జి. టి., మద్రాసు.

S. C. A. R. ఫార్మస్యూటికల్ వర్కుస్
ప్రొద్దుటూరు, స్థాపితం 1930.

పోట్లకు, నొప్పులకు

ఇంతకంటె మంచిమందు లేదు

లిటిల్స్
ఓరియంటల్ బాం
వాడిన అంతనే బాధతగ్గును.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

పోస్టుబాక్సు 182 మద్రాసు.

ప్రెసిడెంటు: శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజుగారు, ఎం. ఎల్. ఎ.

విశేష లక్షణాలు

ప్రభుత్వము కంట్రోలు, ఆడిటు, సమస్థలను కో-ఆపరేటర్ల మానేజిమెంటు. కేవలం పాలసీదారుల సంస్థ, యెక్కువ రిజర్వులు.

జీవితఫండు రు. 10 లక్షలకు మించినది.

ఆకర్షణీయమైన పెన్షన్ పథకములు: వివరాలకు వ్రాసుకొనండి:—
పి. వెంకటాచలం,
ఎం. యే., బి. యల్., సెక్రటరీ.

బిళ్లలు చేయు యంత్రము

బహుశాలం మనుము, బప్పడీకి, బిగించడము అతిసులభం. 25 తులాల బరువుండి, 5/16", 3/8" దయామీటర్ల నివేశస్థానాదర్శగల సుమ్మడని, "ఆస్పిరిన్" లాంటి బిళ్లలను తయారుచేయుట కుపయోగపడును. అది ½ గ్రైను మొదలు 10 గ్రైనులవరకు కావలసిన మందులో చేస్తు, జాగ్రతపరచండి బిళ్లలు తయారుచేయును. గంటకు దాదాపు 800 బిళ్లలు తయారుచేయవచ్చును. క్యాటలాగు యితర వివరాలు పంపబడవు. పచ్చకాపోతే డబ్బు వాపసుచేయబడును. 2 లేక 3 అడుగుల ప్రేడుమాత్రకు పెట్టుటకు రూ 1/- అధికం. నికరమైన వెల రూ 15/-, పోస్టేజి అ. 9/-, ప్రతిఆర్డరతోను రూ 5/-ల అడ్వాన్సు తప్పక పంపవలెను.

MEDICAL MACHINES SUPPLY CO., No. 507, CAWNPORE. U. P.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thamba Chetty Street, Madras.